Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............ మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది. ఆది 4:26

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :



**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Malikipuram-533 253
E.G.Dist., A.P., India

**Founder&President:**
A.O.T.L.E-India
Marriage Registrar
www.aotle-india.org

E-Mail : satyamunakaiporatam@gmail.com
E-Mail : isaacekusuma@gmail.com
Phone : 98493 85038
Free Phone : 92989 03470

VOLUME : 14 TAMMUZ 5774 (JULY 2013) PAGES:4 ISSUE 179

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# బైబిల్ మరియు భారతీయ శిక్షాస్మృతి-1

ధర్మశాస్త్రము అంటేనే చట్టము. పరమతండ్రియైన యావె ప్రజలందరి కొరకు ధర్మశాస్త్రమును ఏర్పాటు చేసాడు. దానిని అనుసరించి నడిస్తే అందరికీ మేలు కలుగుతుంది. దానిని అతిక్రమిస్తే శిక్ష పడుతుంది. మనం పరిశుద్ధ గ్రంథములో చదువుచున్నదే మన ఇండియన పీనల్ కోడ్‌లో కూడా ఉంది. ప్రపంచంలోని అన్ని దేశాలలోను లా అండ్ ఆర్డర్ మోషే కాలంలోనే పరమతండ్రి తన ప్రజలకు ఇచ్చాడు. ఇందులో 613 ఆజ్ఞలు ఉన్నాయి. ఈ 613 ఆజ్ఞలు అందరూ చదివితే ధర్మశాస్త్రం ఉందో లేక కొట్టివేయబడిందో చాలా ఈజీగా తెలుసుకోవచ్చును. చాలామంది అబద్ధబోధకులు యషువ మెస్సీయ వచ్చి లా అండ్ ఆర్డర్‌ను (ధర్మశాస్త్రమును) కొట్టివేసాడని చెపుతారు. కాని కానేకాదు. ఆయన వచ్చి కొట్టివేసినది కేవలం రక్తనిబంధన, సున్నతి మొ॥నవి కొన్ని మాత్రమే. మిగతావన్నీ లా అండ్ ఆర్డర్‌గా మన చుట్టూ "చట్టము"లా ఉంది. చట్టము అంటే ధర్మశాస్త్రం మనం బ్రతికి ఉన్నంతకాలము మన మీద ప్రభుత్వం చేయుచునే ఉన్నదని రోమా 7:1-3 ఋజువుచేయుచున్నది. గనుక లా అండ్ ఆర్డర్ లేదని అనుకోవద్దు. ధర్మశాస్త్రం అమలులోనే ఉంది. ఇది ప్రస్తుతం ప్రభుత్వ అధికారంలో ఉంది. ప్రభుత్వ అధికారాలన్నీ ధర్మశాస్త్రము మీదనే ఆధారపడి ఉన్నవి, చూడండి.

***ద్వితీయోప 19:15-20* : ఒకడు చేయు సమస్త పాపములలో ఏ అపరాధమును గూర్చియే గాని యే పాపమునుగూర్చియే గాని ఒక సాక్షి యొక్క సాక్ష్యమును అంగీకరింపకూడదు. ఇద్దరు సాక్షుల మాటమీదనైనను ముగ్గురు సాక్షుల మాటమీదనైనను ప్రతి సంగతి స్థిరపరచబడును. 16.అన్యాయపు సాక్ష్యము ఒకనిమీద చెప్పుటకు ఒకడు నిలువబడి నేరము మోపుటకై అబద్ధమాడినయెడల 17.ఆ వివాదముగల ఇద్దరు మనుష్యులు యావె సన్నిధిని, అనగా ఆ కాలములోనున్న యాజకుల యెదుటను న్యాయాధిపతుల యెదుటను నిలవవలెను. 18.ఆ న్యాయాధిపతులు బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము అబద్ధసాక్ష్యమై తన సహోదరునిమీద వాడు అబద్ధసాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడియైనయెడల, వాడు తన సహోదరునికి చేయ తలంచినట్లే వానికి చేయవలెను. 19.అట్లు మీ మధ్యనుండి ఆ చెడుతనమును పరిహరించుదురు. 20.మిగిలినవారు విని భయపడి నీ దేశమున అట్టి దుష్కార్యము ఇకను చేయకుందురు.**

ఒక వ్యక్తిమీదగాని, ఒక పెద్దమీదగాని ఏదైనా ఒక దోషారోపణ చేసేటప్పుడు ఇద్దరు లేక ముగ్గురు సాక్షులు అవసరం. వారు కూడా ఉన్నది ఉన్నట్టుగా చూచినదే సాక్ష్యం చెప్పాలి. తప్పుడు సాక్ష్యం గాని అబద్ధ సాక్ష్యం గాని చెప్పకూడదు. ఒక సాక్షి సాక్ష్యం అంగీకరింపబడదు ద్వితీ 19:15, సంఖ్యా 35:30,31, ద్వితీ 17:5-7, మత్తయి 18:16, యోహాను 8:17, 2 కొరింథీ 13:1, 1తిమోతి 5:19, హెబ్రీ 10:28

అబద్ధసాక్ష్యం చెపితే : **ద్వితీ *19:16-18* : అన్యాయపు సాక్ష్యము ఒకనిమీద చెప్పుటకు ఒకడు నిలువబడి నేరము మోపుటకై అబద్ధమాడినయెడల 17.ఆ వివాదముగల ఇద్దరు మనుష్యులు యావె సన్నిధిని, అనగా ఆ కాలములోనున్న యాజకుల యెదుటను న్యాయాధిపతుల యెదుటను నిలవవలెను. 18.ఆ న్యాయాధిపతులు బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము అబద్ధసాక్ష్యమై తన సహోదరునిమీద వాడు అబద్ధసాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడియైనయెడల, వాడు తన సహోదరునికి చేయ తలంచినట్లే వానికి చేయవలెను.**

***నిర్గమ 23:1-3* : లేనివార్తను పుట్టింపకూడదు; అన్యాయపు సాక్ష్యమును పలుకుటకై దుష్టునితో నీవు కలియకూడదు. 2.దుష్కార్యము జరిగించుటకై సమూహమును వెంబడించవద్దు, న్యాయమును త్రిప్పివేయుటకు సమూహముతో చేరి వ్యాజ్యెములో సాక్ష్యము పలుకకూడదు; 3.వ్యాజ్యెమాడువాడు బీదవాడైనను వానియెడల పక్షపాతముగా నుండ కూడదు**

- యెజెబెలు నీతిమంతుడైన నాబోతును చంపించడానికి అబద్ధసాక్షులను పెట్టింది.................................... 1రాజులు 21:10-13
- సమాజపెద్దలు స్తెఫనును ఎదిరింపలేక అబద్ధ సాక్షులను పెట్టి వంచించారు........................................... అ॥కార్య 6:8-15
- యషువ మెస్సీయ విషయంలోను అబద్ధ సాక్షులను పెట్టారు..................................మత్తయి 26:59-62, మార్కు 14:55-59
- అపోస్తలుడైన సౌలు మీద కూడా భారమైన నేరములు మోపారు.................................................... అ॥కార్య 25:7

అబద్ధసాక్ష్యం చెప్పకూడదని పరమతండ్రి వాక్యం చెపుతుంటే పరమతండ్రిని నమ్ముకున్నాము అని చెప్పుకునే వాళ్లే అన్యులకన్నా హీనంగా అబద్ధ సాక్ష్యములను చెపుతున్నారు. అధికారులకు లంచాలు యిచ్చి అబద్ధాలను నమ్మింపజేస్తున్నారు. యెజెబెలు అదే చేసింది. మనుష్యుల న్యాయస్థానం నుండి తప్పించుకొంది గాని పరమతండ్రియైన యావె న్యాయస్థానం నుండి తప్పించుకోలేకపోయింది. ఎందుకంటే యావె వాక్యం సత్యము గనుక ద్వితీ 19:18 ప్రకారం యెజెబెలు నాబోతును ఎలా చంపించిందో (1రాజులు 21:17-24) అలాగే చనిపోయింది. ఒక ఆడది మగవాడిలా ప్రవర్తించడం, మగవాడు ఆడదానిలా జీవించడం పరమతండ్రి అసహ్యించుకునే క్రియ. లోకస్తులు అబద్ధాలను నమ్ముతారు, చెడు మాటలు వింటారు. కాని భక్తిపరులం అని చెప్పుకునే వారు సహితం సాక్ష్యాధారములు లేకుండా వ్యక్తులపై/పెద్దలపై నిందలు మోపుతుంటే నమ్మడం మంచిదా? జాగ్రత్తగా విచారించమని బైబిలు చెప్తుంటే విచారించనక్కరలేదా? విచారించకుండానే తీర్పులు తీరుస్తారా? తప్పుడు ప్రచారములు చేస్తారా? అందుకే అది తప్పు అని ఋజువు అయ్యినప్పుడు వాళ్లకి తగిన శిక్ష మనుష్యులు కాదుగాని పరమతండ్రియైన యావె విధిస్తాడు. యెజెబెలుకి ఎలా శిక్ష విధించాడో అలాగే శిక్ష విధించబడుతుంది. ఇదే విషయాన్ని ఇండియన పీనల్ కోడ్ కూడా చెపుతుంది.

**ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 191** ప్రకారం అబద్ధ సాక్ష్యం చెప్పినా, **సెక్షన్ 192** ప్రకారం అబద్ధపు సాక్ష్యమును సృష్టించినా, **సెక్షన్ 193** ప్రకారం తప్పుడు సాక్ష్యం చెప్పినందుకు శిక్ష తప్పదు. **సెక్షన్ 194** అమాయకులకు మరణశిక్ష పడాలనే తలంపుతో అబద్ధ సాక్ష్యం చెప్పడం ఘోరమైన నేరంగా పరిగణింపబడుతుంది. **సెక్షన్ 195** ప్రకారం అమాయకులను జైలుకు పంపాలనే సంకల్పంతో అబద్ధపు సాక్ష్యాలు చెప్పించడం కూడా ఘోరమైన నేరమే. **సెక్షన్ 195 (A)**, **సెక్షన్ 196** బెదిరించి అబద్ధపు సాక్ష్యములు చెప్పించినా, అబద్ధపు సాక్ష్యములను ఉపయోగించినా **"ఎదుటివారికి ఏ శిక్ష పడాలని వీరు కోరుకుంటారో అదే శిక్ష"** వీరికి పడుతుంది. ఇదే మన బైబిల్ కూడా చెప్తుంది. ***ద్వితీ 19:18* : ఆ న్యాయాధిపతులు బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము అబద్ధసాక్ష్యమై తన సహోదరునిమీద వాడు అబద్ధసాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడియైనయెడల, వాడు తన సహోదరునికి చేయ తలంచినట్లే వానికి చేయవలెను.**

$2^{1/2}$ సం॥రాలు క్రిందట నిజం చెప్పించడానికి నేను ఒక స్త్రీని పోలీస్ స్టేషనుకు రప్పిస్తే, అక్కడ మాకు వ్యతిరేకముగా బయటకు పోయిన వ్యక్తులు+అన్యసంఘమువారు కలిసి ఆ స్త్రీ చేత మాపై బలవంతముగా అబద్ధపు సాక్ష్యం చెప్పించారు. కాని మా దగ్గర ఉన్న ఆధారాలను అధికారులకు చూపించేసరికి ఆ స్త్రీ చెప్పిన అబద్ధములు సత్యము కావని

ఋజువు అయ్యింది. అప్పుడు ఎందుకు ఆమె అలా చెప్పిందో ఎవరు అలా చెప్పమన్నారో అన్నీ వివరంగా అధికారులకు చెప్పి వెళ్లిపోయింది. మాకైతే చాలా బాధ అనిపించింది. మా ద్వారా ఎంతో మేలు పొంది అంత నీచంగా మాట్లాడతాదని మేము ఊహించలేదు. సరే అనుకొని ప్రార్థన చేసుకొని వదిలేసాము. 2 నెలలు పోయాక ఆమె పశ్చాత్తాపపడి మాకు 4 పేజీల లెటర్ వ్రాసి పోస్ట్ చేసింది. అందులో ఆమె వ్రాసిన మాటలు చూస్తే మాకే చాలా ఆశ్చర్యం అనిపించింది. యషువ మెస్సీయ నామం ధరించిన వీరు+అన్య సంఘుపెద్దలు మమ్మల్ని కొట్టమని, చాలా తిట్టమని, మా మీద చెడు చెప్పమని ట్రయినింగ్ యిచ్చి తీసుకొచ్చారని తెలిసి మేము చాలా బాధపడ్డాము. ఆ లెటర్ యస్.ఐ గారికి, అటులనే యషువ మెస్సీయ నామంలోని కొంతమంది పెద్దల దగ్గర చదివి వినిపిస్తే వారికి అర్థమయ్యింది అసలు విషయం ఏమిటి? అనేది. అంత కుట్ర ఆలోచనలు కలిగివున్నారు. పైకి మాత్రం భక్తి వేషం వేసి ఎంతో మంచిగా కనిపిస్తున్నారు.

రీసెంట్‌గా 2013లో పస్కా పులియనిరొట్టెల పండుగలు ఎంతో ఘనంగా జరిగి అందరూ ఎంతో సంతోషిస్తున్న సమయంలో సాతాను మరొక వ్యక్తిని లేపి మాకు దారి లేకుండా చేసి, అదే దిబ్బ మీద ఉన్న అందరికీ దారి యిచ్చి మాకు మాత్రమే లేకుండా చేసి మాపై ఇంకొక స్త్రీని పురికొలిపి పోలీస్ స్టేషనులో "ఆమె చెయ్యిపట్టుకున్నామని, వారి ఆడపిల్లలు స్నానం చేస్తుంటే ఫొటోలు తీస్తున్నామని" **అబద్ధపు సాక్ష్యములు** చెప్పించారు. మరళా అదే అన్యసంఘపు వారు అబద్దసాక్షులుగా అక్కడికి వచ్చారు. వాస్తవానికి ఆ అన్య సంఘస్థులకు మాకు ఏ విధమైన చిన్న భేదాభిప్రాయాలు కూడా లేవు. ఏ రోజూ మేము మేము వారి దగ్గరకు సహాయమునకు వెళ్ళినవారము కాము. అలాగని వారికి మాకు ఏ విధమైన విరోధభావములు గాని స్నేహభావములు గాని లేవు. ఎవరి పనులు వారు చేసుకుంటూ సమస్యలు లేకుండా ఉన్న మాకును వారికిని వీరే విరోధము పెట్టి వారిని మాపైకి అబద్ధ సాక్షులుగా తీసుకురావడం జరిగింది. వాస్తవాలను గ్రహించకుండా కేవలము గ్రామస్థులు అనే నెపంతో మా మీద అబద్ధ సాక్ష్యములు చెప్పడానికి వారు వెనుకాడలేదు. అన్య సంఘస్తులు, మా సమాజమునుండి బయటకు వెళ్లిపోయిన వారు రోజురోజుకీ మమ్ములను అనేక బాధలకు గురిచేస్తూ, ఆఖరికి దారిన కూడా నడవనివ్వకుండా చేస్తూ పైగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు . అందుకే హ్యూమన్ రైట్స్ కమీషన్, నాంపల్లి, హైదరాబాదు వారికి విషయాలు వివరించి న్యాయం కోసం అర్థిస్తున్నాము. అటులనే కాకినాడ కలెక్టరేట్‌లో గ్రీవియెన్స్ సెల్ వారికి కూడా విషయం తెలియపరచడం జరిగింది. త్వరలోనే ఎంక్వయిరీ జరుగనున్నది. గనుక ప్రార్థించండి.

లోకరీత్యా చూసినా, బైబిలు పరంగా చూసినా బలాఢ్యులను పడగొట్టడానికి "స్త్రీల"నే సాతాను సాధనములుగా వాడుకుంటున్నాడు.

- ఆదామును దెబ్బతీయడానికి హవ్వను..............ఆది 3:1-21, 1తిమోతి 2:13,14
- యోసేపును అల్లరిచేయడానికి పోతీఫర్ భార్యను.......................ఆది 39:2-23
- దావీదును ఎగతాళి చేయడానికి మీకాలును.....................2సమూ 6:20-22
- యోబును నిందించడానికి తన భార్యను....................................యోబు 2:9
- సంసోనును దెబ్బతీయడానికి దెలీలాను.........................న్యాయాధి 16:1-31
- ఆహాబును నాశనం చేయడానికి యెజెబేలును......................1రాజులు 21:25
- సౌలుకు, బర్నబాకు హింసకలుగజేయడానికి భక్తిగల స్త్రీలను.........అ॥కార్య 13:50
- బాప్తీస్మమిచ్చే యోహానును చంపడానికి హేరోదియను...........మత్తయి 14:8-11

ఆనాడు సాతాను వాడుకున్నట్లే ఈనాడు కూడా స్త్రీలను సాతాను తన పని నిమిత్తం వాడుతున్నాడు. కాని తప్పుడు స్త్రీలు పరమతండ్రియైన యావెకు/ఆయన సేవకులకు దొరకక మానరు. శిక్షింపబడక మానరు. స్త్రీలకు చట్టము అనేది వారి ప్రాణ మానములను కాపాడుకొను నిమిత్తము మంచి ఉద్దేశ్యముతో ప్రభుత్వము ప్రవేశపెట్టినది. కాని ఈనాడు అనేకమంది నేరప్రవర్తన గల స్త్రీలు ఆ చట్టమును వారి స్వార్థము కొరకు ఎదుటి వారిని ఇబ్బందులు పెట్టడం కొరకు వాడుకుంటున్నారు. అది ప్రభుత్వాధికారులు కూడా చాలా జాగ్రత్తగా పరిశీలించి, పరిశోధించి చూసి మాత్రమే దానిని పరిగణలోనికి తీసుకోవాల్సిఉంది. ఎందుకంటే, పరమతండ్రి కూడా చాలా జాగ్రత్తగా పరిశీలించమని గ్రంథములో వ్రాయించాడు. సొలొమోను దగ్గర కూడా ఇదే పరిస్థితి జరిగింది. అయితే సొలొమోను పరమతండ్రి జ్ఞానము కలిగినవాడు గనుక అబద్ధమాడిన వేశ్యను గుర్తించగలిగాడు.

*- సొలోమోనును దగ్గర అబద్ధం ఆడిన వేశ్య దొరకలేదా? అబద్దికురాలుగా జమకట్టబడలేదా?*
*- యోసేపును అల్లరిచేసిన పోతీఫర్ భార్య నిజం తెలిసాక అబద్ధికురాలుగా ముద్రపడలేదా?*
*- నాబోతును చంపించిన యెజెబేలుకి కఠినమైన శిక్ష చావు రాలేదా?*

కాలం చెపుతాది. కంగారెందుకు? చట్టం పట్టుకునేవరకు మనం కూడా వేచి చూడాలి గదా!

స్త్రీలు బోధించకూడదు, స్త్రీలు పురుషులపై అధికారం చెలాయించకూడదు అని బోధించినందుకు కొన్ని సంవత్సరాల క్రిందట ఒక భక్తుడు అతని భార్యచేత కేస్ వేయించాడు. సహజంగా స్త్రీలతో యిలాంటి పనులు ముఖ్యముగా పురుషులు చేయించకూడదు. బైబిలు కూడా ఖండిస్తున్నది. పురుషుల కొట్లాటలో స్త్రీలు తలదూర్చరాదని (ద్వితీ 25:11).
9 సం॥రాలు కోర్టుకి తిరిగాక అది అబద్దపు కేసుగా కోర్టు జడ్జిగారు పరిగణించి కొట్టివేసారు. ఇవన్నీ భక్తిహీనులు చేస్తున్నపనులు కాదు, భక్తిపరులం అని చెప్పుకునే వారే చేస్తున్నారు. ఎందుకంటే ఆడవాళ్లు అంటే చట్టం వెంటనే స్పందిస్తుందని: కాని చట్టాన్ని మన చుట్టంగా వాడుకుంటే తర్వాత పరిణామం ఎలాగుంటాదో కూడా వారు తెలుసుకోవాలిగదా! సాతాను ప్రేరేపణలకు లోబడిపోయి యిలాంటి నీచమైనకార్యాలు చేయుటకు దిగజారిపోతారు. గౌరవం, మర్యాద, పరువు, ప్రతిష్టల కోసం కూడా ఆలోచించుకోరు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, అన్ని విధాల దెబ్బతీయడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. అన్యులతో కలిసిపోయి బాధలకు గురిచేస్తూ ఉంటారు. చట్టానికి దొరకకుండా ఉందామని ప్రయత్నించినా పరమతండ్రి యొక్క చట్టమునుండి ఎవరూ (స్త్రీలు గాని పురుషులు గాని) తప్పించుకోలేరు గదా! దేనికైనా కాలం చెప్పేవరకు ఎదురుచూడాలి. కాలమే సమస్యలను పరిష్కరించును.

## మన రక్షకుడు ఎవరు? ఆయన పేరేమిటి?

| |
|---|
| **గబ్రియేల్ అను యావె దూత కన్య మరియకు ప్రత్యక్షమై చెప్పిన పేరు యషువ**<br>**లూకా 1:31** |
| **యావె దూత స్వప్నమందు యోసేపుకు ప్రత్యక్షమై చెప్పిన పేరు యషువ**<br>**మత్తయి 1:21** |
| **యావె దూత గొర్రెల కాపరులకు కనిపించి చెప్పిన పేరు యావె మెస్సీయ**<br>**లూకా 2:11** |
| **యావె దూత చేత పెట్టబడిన పేరు యషువ**<br>**లూకా 2:21** |
| **కన్యమరియ భర్త అయిన యోసేపు పెట్టిన పేరు యషువ**<br>**మత్తయి 1:25** |
| **యెనిమిదవ దినమున యాజకుడు పెట్టిన పేరు యషువ**<br>**లూకా 2:21** |
| **యషువ స్వయంగా తన నోటితో చెప్పకున్న తన పేరు యషువ**<br>**అ॥కార్య 9:5** |
| **యషువ తన పేరు యషువ అని చెప్పినట్లు సౌలు చెప్పట**<br>**అ॥కార్య 22:8, 26:15** |
| **పరిశుద్ధాత్మ రక్షకుడగు యషువ అని వ్రాయించుట**<br>**అ॥కార్య 13:23** |
| **యషువ మెస్సీయ నామములోనే రక్షణ అని కేఫా (పేతురు) చెప్పట**<br>**అ॥కార్య 2:38, 4:12** |
| మొదటి శతాబ్దపు బోధ ఇలాగుంటే, ఇది వదిలేసి తర్జుమా రూపంలో అబద్దబోధకులు పెట్టిన తప్పుడు పేర్లు ఈసోస్ క్రిస్టోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లిష్), యేసుక్రీస్తు (తెలుగు), ఈసామసీ (హిందీ) పేరులకు విలువనిచ్చే మీరా పరమతండ్రి బిడ్డలు? ఇప్పుడైనా మీ కళ్లు తెరుచుకుని సత్యాన్ని గ్రహించి పరలోక సంబంధులుగా బ్రతకండి. సత్యమైన వాక్యాన్ని చెప్పేవారిని విమర్శించకండి, ఎదిరించి శాపగ్రస్తులు కాకండి. |

## ఆది అపోస్తలులు ఉపయోగించిన నామము

1. తవెలా(బాప్తిస్మం) యషువ మెస్సీయ నామములో ఇచ్చారు...అ॥కార్య 2:38, 8:16, 10:47,48, 19:5
2. స్వస్థత యషువ మెస్సీయ నామములో చేసారు.........................అ॥కార్య 3:6, 4:10
3. రక్షణ యషువ మెస్సీయ నామములోనే అని ప్రకటించారు...................అ॥కార్య 4:12
4. రోగులను స్వస్థపరచుటకు మహాత్కార్యములు చేయుటకు బహు ధైర్యముగా వాక్యము బోధించుటకు ఈ నామమునే వారు ఉపయోగించారు..............అ॥కార్య 4:30
5. యషువ మెస్సీయ నామముకొరకు అవమానము పొందారు..................అ॥కార్య 5:41
6. యషువ మెస్సీయ నామము గూర్చి సువార్త చేసారు.............అ॥కార్య 8:12,36, 11:20
7. యషువ మెస్సీయ నామము ఉచ్చరించి దయ్యములను వెళ్లగొట్టిరి...........అ॥కార్య 16:18
8. యషువ యే మెస్సీయ అని యూదులకు బోధించిరి..............అ॥కార్య 17:3, 18:5,28

**యషువ మెస్సీయ నామమునకు వ్యతిరేకులు ఆ కాలములోనే ఉన్నారు. అదే ఆత్మ ఇప్పుడు క్రైస్తవ బోధకుల్లో పని చేస్తున్నది. చదవండి ఈ వాక్యాలు**

1. **అ॥కార్య 4:17,18:**అయినను ఇది ప్రజలలో ఇంక వ్యాపింపకుండుటకై ఇకమీదట ఈ నామమునుబట్టి యే మనుష్యులతోనైనను మాటలాడకూడదని మనము వారిని బెదురుపెట్టవలెనని చెప్పుకొనిరి. అప్పుడు వారిని పిలిపించి మీరు యషువ మెస్సీయ నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు, బోధింపనుకూడదని వారికాజ్ఞాపించిరి.
2. **అ॥కార్య 5:28:** ప్రధానయాజకుడు వారిని చూచి మీరు ఈ నామమునుబట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింపలేదా? ఇదిగో మీరు యరూషలేమును మీ బోధతో నింపి, యీ మనుష్యుని హత్య మామీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారని చెప్పెను.
3. **అ॥కార్య 5:40:** వారతని మాటకు సమ్మతించి, అపోస్తులులను పిలిపించి కొట్టించి యషువ నామమునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదల చేసిరి.
4. **అ॥కార్య 9:14:** ఇక్కడను నీ నామమునుబట్టి ప్రార్థనచేయు వారినందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకులవలన అధికారము పొందియున్నాడని ఉత్తరమిచ్చెను.
5. **అ॥కార్య 9:21:** వినినవారందరు విభ్రాంతినొంది, యరూషలేములో ఈ నామమునుబట్టి ప్రార్థన చేయువారిని నాశనము చేసినవాడితడే కాడా? వారిని బంధించి ప్రధాన యాజకులయొద్దకు కొనిపోవుటకు ఇక్కడికి కూడ వచ్చి యున్నాడని చెప్పుకొనిరి.

# వాక్యమును తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుచున్న క్రైస్తవ ప్రపంచము

వాక్యమే సత్యము (యోహాను 17:17) అని సర్వాధికారియగు **యషువ మెస్సీయ** సెలవిచ్చుచున్నాడు. వాక్య సారాంశము సత్యము (కీర్తనలు 119:160) అని కీర్తనాకారుడు సెలవిచ్చుచున్నాడు. అటువంటి సత్యమైన వాక్యమును గాని ఆ వాక్యము యొక్క సారాంశమును గాని గ్రహించలేకుండా ఈ యుగసంబంధమైన దేవత క్రైస్తవ విశ్వాసుల మనో నేత్రములకు గ్రుడ్డితనం కలుగజేసింది. ఆదినుండి పరమతండ్రి ఆయా భక్తుల ద్వారా, ఆయా కాలాలలో సంభవించిన సంగతులను గ్రంథస్తము చేయించాడు. అట్టి లేఖనములను మనం చదువుచున్నప్పుడు వాటిని గ్రహించుటకు పరిశుద్ధాత్మ అవసరం. ఆ లేఖనములలోని ఆత్మను మనం చూడలేకపోతే అవి కేవలము అక్షరాలుగానే మిగిలిపోతాయి. అక్షరం చంపును గాని ఆత్మ జీవింపచేయును. (2కొరింథీ 3:6) అని అపోస్తలుడైన సౌలు కొరింథులో ఉన్న విశ్వాసులకు వ్రాయుచున్నాడు. కాని యావత్ క్రైస్తవ ప్రపంచము సౌలుగారి వ్రాతలనే ఎక్కువగా అపార్థము చేసుకొనుచున్నారు. పరిశుద్ధాత్మతో నిండినవాడైన సౌలు, తనకున్న ధర్మశాస్త్ర సంబంధమైన జ్ఞానమును జోడించి ధర్మశాస్త్రములోను, ప్రవక్తల లేఖనములలోనూ వ్రాయబడిన సంగతులను ఎత్తిచూపుతూ **యషువయే మెస్సీయ** అని బహిరంగంగా అనేకులకు ప్రకటించడమే గాకుండా ఆయా ప్రదేశాలలో ఉన్న సమాజములకు తన పత్రికల ద్వారా ఎన్నో గొప్ప గొప్ప సంగతులను తెలియజేస్తూ ఉండేవాడు. వాటిని ఓ పట్టాన అర్థం చేసుకోవడం వీలయ్యేది కాదు. ఎందుకంటే ఏ ఆత్మతో ప్రేరేపించబడి అపోస్తలుడైన సౌలుగారు ఆ పత్రికలు వ్రాసాడో వాటిలోని సంగతులు గ్రహించుటకు అదే ఆత్మ కలిగినవారికి మాత్రమే సాధ్యమవుతుంది. అపోస్తలుడైన సౌలుగారు వ్రాసిన పత్రికలలోని కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవని, వీటిని విద్యావిహీనులును, అస్థిరులైన వారును తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థం చేయుదురు (2 పేతురు 3:16) అని తోటి అపోస్తలుడైన కేఫా (పేతురు) వాపోతున్నాడు. హెబ్రీ భాషలో వ్రాయబడిన లేఖనములను ఆయా భాషల్లోకి తర్జుమా చేయునప్పుడు జరిగిన తప్పుల వల్ల చాలా నష్టం జరిగింది. తర్జుమాదారులు చేసిన తప్పులను గమనించలేక, గమనించినా పైకి బహిరంగంగా చెప్పలేక పరిశుద్ధ లేఖనములను కేవలం అక్షరార్థముగా చూడడం, వారికి అర్థమైన విధంగానే చేయడం వల్ల తమ నాశనమునకు తామే కారణమవుతున్నారు ఈ క్రైస్తవ విశ్వాసులు. పేరుకి సెయింట్ పీటర్, సెయింట్ జాన్, సెయింట్ పాల్, అంటున్నారేగాని నిజంగా కేఫా (పేతురు), యోహాను, సౌలు మొదలగు అపోస్తలులు రాసిన పత్రికలలోని సంగతులను ఈ క్రైస్తవ బోధకులుగాని వారి విశ్వాసులు గాని ఏ మాత్రము పట్టించుకోవడం లేదు. తమ విశ్వాసజీవితంలో వాటికి ఏ మాత్రం విలువ ఇవ్వడం లేదు. మన రక్షణకోసం వారు వ్రాసిన సంగతులను పట్టించుకోకుండా పునీత పౌలు, పునీత పేతురు అంటూ వారిని ఎంతగా గౌరవించినా మనకు ఒరిగేదేమీ ఉండదు. వాళ్లేలాగూ పునీతులే మనం మాత్రం పరమ పాపులుగా మిగిలిపోతాము. ఇది గుర్తించుకోండి.

ప్రియ సహోదరీ సహోదరులారా! ఆది అపోస్తలులు ముఖ్యముగా బోధించిన విషయాలు చూస్తే అవి

| |
|---|
| **1. యషువయే మెస్సీయ అని బోధించుట** |
| **2. బలులు, నైవేద్యములు గురించిన బోధ అంటే పాప పరిహారార్థం కోడెల యొక్కయు, మేకల యొక్కయు రక్తం చిందించనక్కరలేకుండా సర్వలోక పాప పరిహారార్థం యషువ మ్రాను మీద తన యొక్క రక్తం చిందించాడని, ఆయన కార్చిన రక్తం ద్వారా సమస్త మానవాళికి పాపక్షమాపణ కల్గుచున్నదనే బోధ.** |
| **3. సున్నతిని గురించిన బోధ. అనగా యషువ మెస్సీయ నందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలు పాటించడమే ముఖ్యముగాని సున్నతి పొందుట గాని పొందకపోవడం గాని ముఖ్యము కాదని బోధించుట.** |
| **4. సహోదర ప్రేమ కలిగి ఉండాలని బోధించుట** |
| **5. మృతుల పునరుత్థానం ఉందని బోధించుట** |

ముఖ్యముగా పై అయిదు అంశాల చుట్టూ వీరి బోధ పరిభ్రమించేది. అంతేగాని పరమతండ్రియైన యావె మోషే ద్వారా అనుగ్రహించిన ఆజ్ఞలు కట్టడలు కొట్టివేయబడినవి అని గాని వాటిని పాటించొద్దు అని గాని బోధించలేదు. పరమతండ్రి నియమించిన విశ్రాంతి దినము, నెలపొడుపు, పండుగదినములను ఆచరించొద్దనిగాని, లేదా వాటి స్థానంలో కొత్తవాటిని పరమతండ్రి ఇచ్చాడని గాని ఇలాంటి నాశనకరమైన, అబద్ధపు బోధలు అపోస్తలులు ఎన్నడూ చేయలేదు. ముఖ్యముగా అపోస్తలుల కార్యముల గ్రంథంలోనూ, ఇతర పత్రికలలో వ్రాయబడిన కొన్ని లేఖనాలకు క్రైస్తవ బోధకులు ఏ విధంగా వక్రభాష్యం చెప్పి జనులను త్రోవ తప్పించుచున్నారో మనం చూద్దాం.

***1. ఎఫెసీ 2:14:*** లేఖనము ప్రకారం యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును కొట్టివేసాడని అంటారు. కొలస్సీ 2:15 ప్రకారం కూడా యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును మ్రానుకు మేకులతో కొట్టి వేసాడని కాబట్టి ఇక మనం ధర్మశాస్త్రమును పాటించనక్కరలేదని బోధిస్తున్నారు. కాని మనం పరిశీలనగా చదివితే ఏది కొట్టివేయబడిందో చాలా స్పష్టంగా వ్రాయబడింది. ఎఫెసీ 2:14లో కొట్టివేయబడినది యూదులకును, అన్యజనులకును మధ్య ఉన్న ద్వేషమనే గోడ; అంతేగాని ధర్మశాస్త్రములోని ఆజ్ఞలు, కట్టడలు కాదు. అదే విధంగా కొలస్సీ 2:15 వచనమును జాగ్రత్తగా పరిశీలిస్తే మన అపరాధములను, శరీరమందు సున్నతి పొందక పోవుటవల్ల కలిగిన అపరాధాన్ని ఆయన మ్రానుకు మేకులతో కొట్టివేసి (అంటే మన అపరాధములను మ్రానుపై చిందించిన రక్తము ద్వారా కడిగివేసి) మన పాపములను తీసివేసాడన్నది ఆ లేఖన సారాంశం గాని కొట్టివేసింది మన అపరాధములను గాని ధర్మశాస్త్రములోని ఆజ్ఞలు, కట్టడలను కాదు. కనీసం ఇప్పుడైనా కళ్లు తెరచి వాస్తవాన్ని గ్రహించండి. అక్షరానుసారముగా కాదు గాని ఆత్మానుసారముగా నడుచుకోండి.

***2. కొలస్సీ 2:16:*** ఈ లేఖనము చాలా స్పష్టముగా మనం ఏం చేయాలో తెలియజేస్తున్నా సరే దీనికి కూడ వక్రభాష్యం చెప్పి విశ్వాసులను మోసం చేస్తున్నారు. "కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య (నెలపొడుపు) విశ్రాంతిదినము అను వాటి విషయములోనైనను, మీకు తీర్పుతీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి" అంటే అపోస్తలుడైన సౌలుగారు విశ్రాంతిదినాలు, పండుగలు చేయవద్దన్నాడు అని బోధిస్తున్నారు. ఎవనికిని తీర్పుతీర్చే అవకాశమియ్యవద్దు అంటే చాలా పర్‌ఫెక్ట్‌గా వాటిని పాటించమనా? లేక అసలు పాటించొద్దనా? ఆ మాత్రం తెలివికూడా లేకుండా మూర్ఖత్వంలో ఉన్నారు ఈ క్రైస్తవ జనాంగం. ఇటువంటిదే మరో లేఖనం ఉంది. ఇదే అపోస్తలుడైన సౌలు తిమోతికి వ్రాసిన పత్రికలో **"కాబట్టి యౌవన స్త్రీలు వివాహం చేసుకొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు నిందించుటకు విరోధికి అవకాశమియ్యకుండవలెనని కోరుచున్నాను" (1తిమోతి 5:14)** అని వ్రాసాడు. అంటే యౌవన స్త్రీలు అంత పవిత్రంగా జీవించాలనా? లేక పెళ్లి పెటాకులు లేకుండా విచ్చలవిడిగా తిరగమనా? ఈ లేఖనం చూసిన కోణంలోనే కొలస్సీ 2:16ను కూడా చూడండి. అప్పుడు తెలుస్తుంది అపోస్తలుడైన సౌలు విశ్రాంతిదినం నెలపొడుపు పండుగలు చేయమన్నాడో లేదో!!

***3. గలతీ 4:10:*** **మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమై పోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.** ఈ లేఖనము అపోస్తలుడైన సౌలు ఎవరిని ఉద్దేశించి వ్రాస్తున్నాడో, ఏ సందర్భంలో వ్రాస్తున్నాడో వివేచించకుండా ఈ లేఖనాన్ని లేవీయకాండం 23వ అధ్యాయంలో వ్రాయబడిన నియామక కాలములకు, పండుగలకు ముడిపెట్టి వాటిని ఆచరించకూడదని అపోస్తలుడైన సౌలుగారు చెబుతున్నట్లు ఈ క్రైస్తవ బోధకులు తమ విశ్వాసులకు బోధిస్తున్నారు. దీనితో పరమతండ్రి స్వయంగా తాను నియమించిన నియామకకాలములను వదిలిపెట్టి మన పితరులెవరూ ఎరుగని, ప్రవక్తలు గాని, అపోస్తలులు గాని ప్రకటింపని దినములు, పండుగలు, ఉత్సవాలు చేయుచున్నారు. ఇంత దారుణమైన అపార్థానికి దారితీసిన లేఖన భాగాన్ని మరొక్కసారి పరిశీలనగా చదివితే సత్యం మనకు బోధపడుతున్నది. సౌలు తన పరిచర్యలో అనేక ప్రాంతములు తిరుగుచూ ఆయా ప్రదేశాలలో యషువయే మెస్సీయ అని బోధిస్తూ, ఆయన ఒక్కడే నిజమైన సృష్టికర్త అనియు, **"యషువ మెస్సీయ"** అను నామమున ప్రతీ ఒక్కరు బాప్తీస్మం పొందాలని, అప్పుడు మాత్రమే మనకు రక్షణ కలుగుతున్నదని బోధించేవాడు. అంతేగాకుండా పరిశుద్ధాత్మ శక్తితో ఎన్నో సూచకక్రియలు, అద్భుతాలు చేసి ఆయా ప్రదేశాలలో ఉన్న యూదులనేమి, అన్యులనేమి యషువ మెస్సీయ వైపుకు త్రిప్పాడు. చేతితో చేయబడినవి దేవతలు కావని చెప్పి ఏథెన్సు, ఎఫెసులలో మాత్రమే కాకుండా దాదాపు ఆసియ యందంతట బహు జనసమూహమును ఒప్పించి వారిని విగ్రహారాధననుండి మళ్ళించాడు. ఈ క్రమంలో సౌలు ఎన్నో బాధలు అనుభవించాడు. కొరడాలతో కొట్టబడ్డాడు. చెఱసాలలో పెట్టబడ్డాడు. అన్ని శ్రమలు అనుభవించి విగ్రహారాధన నుండి నిజరక్షకుడగు యషువ మెస్సీయ నొద్దకు మళ్ళిస్తే వారిలో కొందరు అన్యజనులు మరలా విగ్రహారాధన సంబంధమైన ఉత్సవాలు పండుగలు ఆచరించడం మొదలుపెట్టారు. గలతీయలో ఉన్న సమాజంలోని కొందరు ఈ విధంగా చేయడం తెలుసుకున్న సౌలు వారిని ఉద్దేశించి పత్రిక వ్రాస్తూ **"ఆ కాలమందైతే మీరు యెలోహీంను ఎరుగనివారై, నిజమునకు దేవుళ్లు కాని వారికి దాసులై ఉంటిరిగాని యిప్పుడు మీరు యెలోహీంను ఎరిగినవారును, మరి విశేషముగా యెలోహీం ఎరుగబడిన వారై యున్నారు గనుక బలహీనమైనవియు, నిష్ప్రయోజనమైనవియునైన మూలపాఠములతట్టు మరల తిరుగనేల? మునుపటివలె మరల వాటికి దాసులై యుండగోరనేల? మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.** అని తన ఆందోళనను వ్యక్తము చేయుచున్నాడు. ఒకవేళ అపోస్తలుడైన సౌలు లేవీయకాండం 23వ అధ్యాయంలోని పండుగలు, విశ్రాంతిదినములను గూర్చి భయపడుచున్నట్లయితే వాటి ప్రస్తావన ఎక్కడా తన పత్రికలలో తేకపోవును. కాని సౌలుగారు వ్రాసిన పత్రికలు, అపోస్తలుల కార్యముల గ్రంథము చదివినట్లయితే ఆయనకు పరమతండ్రి నియామక కాలాలు, పండుగల పట్ల ఎంత ఆపేక్ష ఉన్నదో మనకు అర్థమవుతుంది. వాటిని ఎన్నిసార్లు ఎక్కడెక్కడ ప్రస్తావించాడో చూద్దాం.

1. **పెంతెకోస్తు** (అ॥కార్య 20:16) మరియు 1కొరింథీ 16:9
2. **పస్కా పండుగ మరియు పులియనిరొట్టెల పండుగ** (1కొరింథీ 5:7,8, అ॥కార్య 20:6)
3. **ఉపవాసదినము** (లేవీ 23:26-32)

కాబట్టి ప్రియసహోదరులారా! అపోస్తలుల కాలంలో రెండు రకాల ప్రజలే ఉండేవారు. 1. యూదులు 2. అన్యజనులు. యూదులు ఎలోహీం అయిన యావెను

ఆరాధిస్తూ ఆయన మోషే ద్వారా వారికి నియమించిన ఆజ్ఞలను కట్టడలను పాటిస్తూ పరమతండ్రి నియామక కాలములలో సమాజముగా కూడుకొని ఆయనను ఆరాధిస్తూ ఉండేవారు. ఇక అన్యజనులు ఎవరినిబడితే వారిని దేవుళ్ళుగా పూజిస్తూ ఆయా దేవుళ్ళకు, దేవతలకు సంబంధించిన పండుగలు, ఉత్సవాలు, జాతరలు చేస్తూండేవారు. ఇటువంటి అన్యజనులలో కొందరు అపోస్తలుల సువార్తవలన రక్షింపబడి యూదులతో పాటు సమాజమందిరాలలో కూడుకొనుచు పరమతండ్రి అయిన యావెను ఆరాధించేవారు. మరలా రక్షింపబడిన అన్యజనులలో కొందరు తాము పూర్వం చేసినట్లు వారి దేవుళ్ళు, దేవతలకు సంబంధించిన దినములను, మాసములను, సంవత్సరాలను, ఉత్సవకాలములను చేయడం మొదలుపెట్టారు. అటువంటివారిని గురించి అపోస్తలుడైన సౌలుగారు గలతీయులకు వ్రాసిన పత్రికలో అలా వ్రాశాడు. అంతేగాని లేవీయకాండం 23వ అధ్యాయంలో ఇవ్వబడిన దినములను, మాసములను, పండుగలను చేసే వారిని గురించి కాదు. పైగా **కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక** (హెబ్రీ 10:24) అని అపోస్తలుడు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో వ్రాయుచున్నాడు. మరి అపోస్తలుల కాలంలో సమాజముగా ఎప్పుడు కూడుకొనేవారు? విశ్రాంతి, నెలల ప్రారంభదినములు, పస్కా/పులియని రొట్టెల పండుగ దినములు, వారముల పండుగదినమందు, పర్ణశాలల పండుగ మొదలగు రోజులలోనే కదా! మరి ఈ మాత్రం కామన్‌సెన్స్ లేకుండా లేవీయకాండం 23వ అధ్యాయంలోని నియామకకాలాలు ఆచరించుచున్నందుకు సౌలుగారు బాధపడిపోతున్నారు కాబట్టి అవి పాటించకూడదు అని బోధలు చేస్తున్న ఈ క్రైస్తవబోధకులను ఏమనాలి? ఈ బోధకులు, వారి విశ్వాసులు కలిసి వారి స్వనాశనమునకే ఈ లేఖనాలను అపార్థం చేయుచున్నారని కనీసం ఇప్పుడైనా గ్రహించండి. ఈ లేఖనాన్ని పట్టుకొని క్రైస్తవ బోధకులు పరమతండ్రి నియమించిన నియామక కాలములను, పండుగలను ఆచరించుచున్న సత్యసంబంధులను చూచి, అయ్యో! మీరు దినములు, మాసములు, ఉత్సవకాలాలను ఆచరిస్తున్నారు. మీరు మరల మూల పాఠముల తట్టు తిరుగనేల? అనేసరికి చాలామంది విశ్వాసులు కలవరపడిపోయి సమాధానం చెప్పలేక లోలోన తాము తప్పు చేస్తున్నామేమో అని మధనపడుచున్నారు. మనకు మూలపాఠాలు ఏమిటి? మనమెవరము? మనమూలమేమిటి? అని ఆలోచిస్తే అంతా చక్కగా బోధపడుతుంది. బ్రిటిషు వారు మన దేశాన్ని పరిపాలించేటప్పుడు, మన దేశంలో చాలా మార్పులు సంభవించాయి. వాటిలో ఆధ్యాత్మిక మార్పులు ముఖ్యమైనవి. ఆంగ్లేయుడైన విలియం కేరి పరిశుద్ధ గ్రంథమును భారతదేశానికి పరిచయం చేసాడు. అప్పట్లో పరిశుద్ధగ్రంథం విరివిగా లభ్యమయ్యేదికాదు. విదేశీ మిషనరీలు చేసిన సువార్తవలన చాలామంది అప్పటిదాకా వారు చేస్తున్న విగ్రహారాధనను మానేసి మెస్సీయను తమ స్వంత రక్షకుడుగా అంగీకరించారు. అంతేగాక అప్పటిదాకా తాము చేయుచున్న పండుగలైన దసరా, సంక్రాంతి, దీపావళి మొదలగునవి, ఇంకా జాతరలు సంబరాలతో పాటు క్రిస్మస్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, లెంటు దినాలు, జనవరి 1వతేదీ క్రొత్తసంవత్సరంగా ఆచరించడం వంటివి మొదలుపెట్టారు. వాస్తవానికి ఈ పండుగలేవీ పరిశుద్ధగ్రంథంలో లేకపోయినా తెల్లదొరలు చేసేవారు కాబట్టి మనవాళ్ళూ చేసేవారు. రాన్రాను అవి మరింత స్థిరపడి తెల్లదొరలు మన దేశాన్ని వదిలిపోయినా మన దేశస్థులలో మాత్రం పాతుకుపోయాయి. వారి హృదయాలలో నాటుకొనిపోయాయి. ఈ విధముగా విగ్రహారాధికులైన ప్రజలు క్రైస్తవులుగా మారాక అలా మారిన వారు ఎవరైన మరలా విగ్రహారాధన సంబంధమైన పండుగలు చేస్తుంటే పాస్టర్లు వారిని గద్దించేవారు. మీరు మరలా ఆ పండుగలు చేయకూడదు అలా చేస్తే దేవుడు మిమ్మల్ని శిక్షిస్తాడు అని భయపెట్టేవారు. అలా చాలాకాలం గడిచిన తర్వాత మన దేశంలో కాకుండా యావత్ ప్రపంచంలోనే ఆధ్మాత్మికత విషయంలో పెనుమార్పులు సంభవించాయి. అప్పటిదాకా ఏదో కొద్దిపాటి వెలుతురులో ఉన్న ప్రజలకు ప్రకాశమైన వెలుగు కలిగింది. సర్వశక్తిమంతుడైన **యావె** అన్యజనులమీద తన ఆత్మను కుమ్మరించాడు. సత్యస్వరూపియైన ఆత్మ సర్వసత్యమును లోకానికి తెలియజేయడం జరిగింది. మరలా, ఆది అపోస్తలులపై ఉన్న ఆత్మ నేటి కాలంలో ఆయా మనుష్యులమీదికి వచ్చింది. వారిద్వారా పరిశుద్ధ గ్రంథంలోని అనేక మర్మాలు ప్రకటింపబడుతున్నాయి. ముఖ్యముగా త్రిత్వము తప్పని, యెలోహీం ఒక్కడేయని ఆయన నామము యెహోవ లేక జెహోవ లేక మరరేదో కాదని ఆయన పేరు **యావె** అని, ఆయన కుమారుడుగా వచ్చి **"యషువ"** నామమున మన మధ్య నివసించాడని, ఆయన మ్రానుపై కార్చిన రక్తము ద్వారా సమస్త మానవాళికి పాపక్షమాపణ కలుగుతున్నదని ఆయన నామము యేసుక్రీస్తు కాదని, **"యషువ మెస్సీయ"** అని, కాబట్టి ప్రతీ ఒక్కరు రక్షణ పొందుటకు **యషువ మెస్సీయ** నామములోనే ముంచుడు బాప్తీస్మం పొందాలని, ఆ తర్వాత నిత్యజీవం పొందుటకు పరమతండ్రి మోషే ద్వారా ఆజ్ఞాపించిన ఆజ్ఞలను, విధులను పాటించాలని అదేవిధంగా ఇప్పటిదాకా చేయుచున్నట్లుగా ఆదివారం ఆరాధన క్రిస్మస్ గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ లెంటు ఉపవాసదినాలు మరియు జనవరి 1వ తేదీన క్రొత్త సంవత్సరంగా ఆచరించడం తప్పని, విశ్రాంతి, నెల ఆరంభ దినములు, పస్కా /పులియని రొట్టెల పండుగ, వారముల పండుగ (పెంతెకోస్తు), పర్ణశాలల పండుగలు, జ్ఞాపకార్థ శృంగధ్వని, పాప ప్రాయశ్చిత్తార్థ దినములు మాత్రమే సత్యమైనవని ఆ యా దినములలో మాత్రం తప్పని సరిగా సమాజముగా కూడి ఆయనను ఆరాధించాలనే సత్యము ఇప్పుడు పరమతండ్రి చేత ఏర్పరచబడినవారు ప్రకటిస్తున్నారు. అటువంటివారిలో బ్రదర్ ఐజక్ గారు ప్రథమ స్థానంలో ఉన్నారు. ఈ సర్వసత్యమును అంగీకరించినవారు క్రైస్తవ్యమును వదిలిపెట్టి సర్వసత్యాన్ని వెంబడిస్తున్నారు. పూర్ణమైనది వచ్చినప్పుడు **"పూర్ణము కానిది నిరర్థకమగును"** అని లేఖనము సెలవిచ్చుచున్నది. కాబట్టి ఇప్పుడు ఎవరు, ఏ దేశస్థులైనా, వారే మతాన్ని అవలంబించుచున్ననూ సరే వాటిని వదిలి పెట్టి సర్వసత్యమును వెంబడించాలి. అలా వెంబడించినవారు హిందువులైతే వారికి మూల పాఠాలు దసరా, దీపావళి, సంక్రాంతి, కృష్ణాష్టమి వంటి పండుగలు అవుతాయి. అదే క్రైస్తవులకైతే క్రిస్మస్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, ఆదివారం ఆరాధన మొదలైనవి మూలపాఠాలు అవుతాయి. ముస్లింలకైతే వారికి రంజాన్, ఈద్, మొహర్రం, శుక్రవారం మొదలైనవి మూలపాఠాలు అవుతాయి. కాబట్టి ఇప్పటికైనా సత్యాన్ని గ్రహించండి. సౌలుగారి వ్రాతలకు వక్రభాష్యాలు చెప్పడం మాని పరమతండ్రి పరిశుద్ధపరచి ఆశీర్వదించిన నిర్ణయకాలములలో ఆయనను ఆరాధించండి. వాటిని గురించి ప్రకటించుచున్న సువార్తికులను అవహేళన చేయడం, నిందించడం వారిని అబద్దపు బోధకులుగా చిత్రీకరించడం వంటి దుర్మార్గపు పనులను మానివేసి వారిదగ్గర పరమతండ్రి యొక్క న్యాయవిధులను, నియామక కాలములను మొదలగు వాటిని గురించిన జ్ఞానమును నేర్చుకొనండి. ప్రస్తుత కాలములో **"సత్యమునకై పోరాటం"** పత్రిక ద్వారా, *www.aotle-india.org* అనే వెబ్‌సైట్ ద్వారా, *free phone no.* 92989 03470 ద్వారా, *facebook* ద్వారా ఎంతో ప్రయాసపడి బహు బలముగా పరమతండ్రి ఆత్మతో నింపబడి పరమతండ్రిని గూర్చిన సత్యమును ప్రకటించుచున్న సహోదరులు ఐజక్ కుసుమ గారిని సంప్రదించి, మీకేమైననూ వాక్యవిషయములో సందేహాలుంటే వారి ద్వారా తీర్చుకొనుడి. **సర్వశక్తిమంతుడైన యావె మీకందరికి తోడుగా ఉండి మిమ్ములను సర్వసత్యములోనికి నడిపించును గాక! ఆమేన్.**

**- సహో. పి. రాజు**

## తెలుగు బైబిల్లో తప్పుడు తర్జుమాలు చూసి మోసపోకండి

తెలుగు బైబిల్లో తప్పుడు తర్జుమాలు చాలానే ఉన్నాయి. ఉదాహరణకు ఒక పెద్ద తప్పుడు తర్జుమా చూపిస్తున్నాము చూడండి:

**నిర్గమ 6:3: నేను సర్వశక్తిగల దేవుడను పేరున అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ప్రత్యక్షమైతిని కాని, యెహోవ అను నా నామమున నేను వారికి తెలియబడలేదు.**
(ఈ వాక్యమును తప్పుడుగా తర్జుమా చేసారు. గనుకనే ఈ తప్పుడు తర్జుమాలను పట్టుకుని క్రైస్తవ బోధకులు ప్రజలను మోసం చేయగలుగుతున్నారు.)

ఇప్పుడు మేము చూపించే ఈ ఇంగ్లిష్ బైబిళ్లలో ఈ వాక్యం చూడండి. ఇప్పుడు చెప్పండి. తెలియబడలేదా? అని ప్రశార్థకంతో ఇంగ్లిష్‌లో ఉంటే, అదే వాక్యం తెలుగులో తెలియబడలేదు అని ఫుల్‌స్టాప్‌తో ఉంది. దెబ్బతో దీని అర్థం మారిపోలేదా? దీనిని పట్టుకునే కదా! అబద్ధ బోధకులైన క్రైస్తవ బోధకులు:ఆదాము దగ్గరనుండి మోషే వరకు ఎవరికీ యెలోహీం పేరు యావె అని తెలియదు అని బల్ల గుద్ది మరీ చెపుతున్నారు? ఇలాంటి తప్పులు తెలుగు బైబిల్లో చాలానే ఉన్నాయి.

### Exodus 6:3 in different versions.

**1. Exodus 6:3** I appeared therefore unto Abraham, unto Isaac and unto Jacob as * El-Almighty, although by my name YAHVAH was I not made known to them?..............................*Restoration of Original Sacred name BIBLE*

**2. Exodus 6:3** And I appeared unto Abraham, unto Isaac, and unto Jacob, by the name of El Shaddai, but by my name Yahweh was I not known to them? ..................................................................*The Word of Yahweh*

**3. Exodus 6:3** I appeared to Abraham, to Isaac, and to Yaaqob as Yl Shaddai; Almighty Strength,but by MY NAME YAHWEH, was I not known to them? ...........................................*THE BOOK OF YAHWEH The Holy Scriptures*

**4. Exodus 6:3** "And I appeared to Abraham, to Yitshaq, and to Yaaqob, as El Shaddai. And by My Name Yahweh, was I not known to them? ..................................................................*THE SCRIPTURES*

**5. Exodus 6:3** and I appeared unto Avraham, unto Yitzchak, and unto Ya'akov, in El Shaddai, and by My name YHWH was I not known to them? ......................................................*The Hebraic –Roots Version Scriptures*

**6. Exodus 6:3** And I appeared unto Abraham, unto Isaac, and unto Jacob, by the name of El-Shaddai, but by my name Yahweh was I not known to them? ......................................................*The Restored Name King James Version*

**7. Exodus 6:3** And I appeared unto Avraham, unto Yitzchak, and unto Yaakov, in El-Shaddai, but by My name Yahweh was I not known to them? ......................................................*Restoration Scriptures True Name Edition*

**8. Exodus 6:3** And I appeared to Abraham, to Yitshaq, and to Ya'aqob, as El Shaddai. And by My Name YAHWEH, was I not known to them? ..................................................................*Halleluyah Scriptures*

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి.

Isaac E. Kusuma
Online AcNo.30961655735
Bank Code 12696
State Bank of India
**MALIKIPURAM-533 253**
E.G.Dist

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved